


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సోమవారం 04 ఆగస్టు 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08




# నేషనల్ హైవేస్‌పై ఫోకస్!

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

- కర్నూలు టు రాణిపేట్ రహదారిపై దృష్టి పెట్టండి
- ఆరు జాతీయ రహదారులతో అనుసంధానం
- కడప-చిత్తూరు 4 లైన్లుగా విస్తరించండి
- గువ్వలచెరువు సొరంగంతో పాటు కడప-రాయచోటి ఫోర్‌లైన్‌గా అభివృద్ధి చేయండి
- కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తాజా ప్రతిపాదనలు

రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణపై కేంద్ర ప్రభుత్వం ఫోకస్ పెంచింది. ప్రస్తుతం ఉన్న రహదారులను విస్తరించడం, పొడిగించడం, కొత్త హైవేల నిర్మాణంపై పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి పెంచడంతో ఇటీవల కాలంలో రాష్ట్రంలో నేషనల్ హైవేస్ నిర్మాణం జోరందుకుంది. ఇప్పటికే కడప జిల్లాలో కడప- రేణిగుంట గ్రీన్‌ఫీల్డ్ హైవే, ముద్దనూరు-కడప, రాయచోటి-చాగలమర్రి జాతీయ రహదారుల నిర్మాణం సాగుతోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని మరిన్ని రహదారులను విస్తరించాలని కేంద్రానికి తాజాగా ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఈ మేరకు నివేదిక అందించినట్లు సమాచారం. ఇందులో కర్నూలు-కడప- రాయచోటి-చిత్తూరు-రాణిపేట్ రహదారి కీలకంగా చెప్పవచ్చు.

2లో

## యర్రబల్లె చెరువుకు ఉన్న దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించిన బీటెక్ రవి



4లో

## ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షునిగా కొండపల్లి చిన్న సుబ్బారావు ఘనవిజయం



8లో

## అనుమతు'ల్లే'ని... లే అవుట్..



- జెండాలు పాతారు.. ఇక వెంచర్ లే తరువాయి
- పంచాయతీ అప్రూవల్ ఉండదు
- తగ్గేదేలే. ఎమ్మార్వో తో అవసరం లేదు అన్ని పెద్ద సార్ వారే చూసుకుంటారు
- ఇదీ వెంచర్ వేసే వారి దుస్సాహసం

2లో

## కరువు సీమపై ... కుముద్వతి నది పరవళ్ళు!!





### పరివాహ ప్రాంతమంతా వరి నాట్లు

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:**కరువు సీమలో కుందూగా పిలవబడే కుముద్వతి నది పరవళ్ళుతొక్కుతోంది పరివాహ ప్రాంతమంతావరి నాట్లలోరైతులునిమగ్నమయ్యారువరినాట్లతోపరివాహక ప్రాంతంలో పచ్చదనం సంతరించుకుంది పంట సాగులో రైతులు చెమట చిందిస్తున్నారు వారి కష్టాలను తీర్చేందుకుకుందూనదిజలాలు పరుగులు తీస్తున్నాయి ప్రతి ఏటా నదిని నమ్ముకుని పరివాహక రైతులు కెసి కాలువల ఆయకట్టుకు ముందే వరి పంటను సాగు చేస్తారు. ఈ ప్రాంతంలో జిల్లా సరిహద్దులోని రాజోలి ఆనకట్ట నుండి కుందూనది ప్రారంభమవుతుంది వైయస్సార్ కడప జిల్లాలోని రాజుపాళెం, ప్రొద్దుటూరు, దువ్వూరు, చాపాడు, వల్లూరు మండలాల మీదుగా ఆదినిమ్మాయ ఆనకట్టకు చేరుకుని అక్కడి నుంచి పెన్నా నదిలో కలుస్తుంది పరివాహక గ్రామాల రైతులు కుందూ నది ఇరువైపులా ఆ నీటి ఆధారంగా పంటలు సాగు చేస్తారు. ప్రస్తుతం పరివాహక గ్రామాల్లో వరినాట్ల సందడి మొదలైంది ముందుగా వేసుకున్న జీలగను పచ్చి



రొట్టెగాట్రాక్టర్లతో దమ్ము చేస్తారు. ఆ తర్వాత వృషభరాజాలతో మాను తోలుకొని ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు. వరి నాట్ల కూలీల ఖర్చు పొలానికి ఎరువులు సేద్యపు ఖర్చులు ప్రస్తుతం రూ.12000 వేలు పెట్టుబడులు అయ్యాయని రైతులు ..మిగతా 2వపేజీలో

సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా
సోమవారం 04 ఆగస్టు 2025

# హైవేస్‌పై ఫోకస్!

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్:** ఉమ్మడి కడప జిల్లాలో జాతీయ రహదారులకు మహర్ధశ పట్టింది. ఇప్పటికే రాయచోటి-చాగమర్రి రహదారి నిర్మాణం వేగంగా సాగుతోంది. కడప-రేణిగుంట హైవేకు వైల్డ్‌లైఫ్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. జిల్లాలోని సిద్దవటం మండలం భాకరాపేట వద్ద ఉన్న పెద్ద పల్లి, రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట వద్ద టోల్‌ప్లాజా ఏర్పాటు చేయనున్నారు. సోలాపూర్ - చెన్నై జాతీయరహదారి విస్తరణలో భాగంగా కడప నుంచి రేణిగుంట వరకు రూ.3,232 కోట్లతో 122 కిలోమీటర్ల ఫోర్‌లైన్ రహదారి విస్తరణ పనులు ప్రారంభంకానున్నాయి. ముద్దనూరు- కడప రహదారి విస్తరణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రెండు రోజుల క్రితమే కేంద్రం ఆమోదం తెలిపింది. తాజాగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్రంలో పర్యటించి కొన్ని ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కొత్త ప్రతిపాదనలు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలుస్తోంది. అందులో ప్రధానంగా. కర్నూలు-కడప- రాయచోటి-చిత్తూరు-రాణిపేట్ రహదారి (జాతీయ రహదారి సంఖ్య 40) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అతి ముఖ్యమైన జాతీయ రహదారులలో ఒకటి. ఈ రహదారి కర్నూలు, నంద్యాల, మైదుకూరు, కడప, రాయచోటి, పీలేరు, చిత్తూరు వంటి ముఖ్యమైన పట్టణాలు, జిల్లా కేంద్రాల మీదుగా వెళ్లుతుంది. అంతేకాకుండా, ఈ రహదారి కర్నూలులో ఎన్‌హెచ్-44, మైదుకూరులో ఎన్‌హెచ్-67, కడపలో ఎన్‌హెచ్-716, పీలేరులో ఎన్‌హెచ్-71, పూతలపట్టులో ఎన్‌హెచ్-140 మరియు చిత్తూరులో ఎన్‌హెచ్-69 వంటి ప్రధాన జాతీయ రహదారులను కలుపుతుంది. ఈ రహదారిపై వాహనాల సంఖ్య (13,236 పీసీయులకు మించిఉన్నది) ఎంతో అధికంగా ఉంది. కర్నూలు నుండి కడప వరకు (0/0 కిమీ నుండి 189/100 కిమీ వరకు) ఈ రహదారిని జాతీయ రహదారి ప్రాధికార సంస్థ ద్వారా 4 లైన్లుగా అభివృద్ధి చేయబడింది. ఇటీవల కాలంలో గువ్వలచెరువు ఘాట్ ప్రాంత అభివృద్ధి కోసం 211/500 కిమీ నుండి 217/200 కిమీ వరకు 4 లైన్ల సొరంగ మార్గాన్ని కేంద్ర రోడ్లు, రవాణా, రహదారి మంత్రిత్వ శాఖ మంజూరు చేసినట్లు తెలిసింది. అదేవిధంగా 2025-26 వార్షిక ప్రణాళికలో కడప నుండి చిత్తూరు వరకు ఉన్న 2 లైన్ రహదారిని 4 లైన్లుగా అభివృద్ధి చేయుటకు కూడా ఆమోదం లభించినది. గువ్వలచెరువు సొరంగ మార్గ ప్రాజెక్టును, కడప-చిత్తూరు మధ్య 2 లైన్లను 4 లైన్లుగా విస్తరించే పనులను అత్యంత ప్రాధాన్యతతో ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని మంజూరు చేయాలని రాష్ట్రం ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. అదేవిధంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నుండి వేంపల్లి వరకు (జాతీయ రహదారి సంఖ్య 440) రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఈ రహదారి రాయచోటిలో ప్రారంభమై, రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, చక్రాయపేట, గండి, వేంపల్లి వంటి ముఖ్యమైన పట్టణాలు, మండల కేంద్రాల ద్వారా వెళుతుంది. అలాగే, ఈ రహదారి ఎన్‌హెచ్-40 (రాయచోటిలో) మరియు ఎన్‌హెచ్-544జి (ప్రొద్దుటూరు వద్ద) వంటి రెండు ప్రధాన జాతీయ రహదారులను అనుసంధానిస్తుంది. ఈ రహదారిపై వాహనాల సంఖ్య (8422 పీసీయుల కన్నా ఎక్కువ) ఎంతో అధికంగా ఉంది. రోజు రోజుకు పెరుగుతున్నది. దీనిని దృష్టి లో ఉంచుకొని ఈ రహదారి రాయచోటి రింగ్ రోడ్‌లోని పీలేరు సర్కిల్ వద్ద ప్రారంభమై పట్టణంలో ట్రాఫిక్ జామ్ నివారించేందుకు బైపాస్ మార్గంగా వెళుతుంది. అయితే మాసాపేట సర్కిల్ నుండి గోల్లపల్లి సర్కిల్ వరకు (కిమీ 0/0 నుండి 1/500) మిగిలిన రహదారి భాగం రాయచోటి పట్టణ పరిధిలో ఉండటంతో ఈ పని పై ప్రస్తుత పనుల పరిధిలోకి తీసుకురాలేదు.

అందువల్ల రాయచోటి పట్టణ పరిమితిలో మా సాపేట సర్కిల్ నుండి గోల్లపల్లి సర్కిల్ వరకు మిగిలిన భాగాన్ని అభివృద్ధి చేయ దానికి రూ. 5కోట్ల ప్రతిపాదనకు అనుమతి ఇవ్వవలసిందిగా రాష్ట్ర మంత్రి మండిపల్లి రామప్రసాద్‌రెడ్డి ప్రత్యేక వినతిపత్రం సమర్పించారు. ఇక ఎంతో కీలక మైన కడప - రాయచోటి జాతీయ రహదారి (ఎన్‌హెచ్-40) మార్గాన్ని 2 లైన్ నుండి 4 లైన్ విస్తరణ పనులకు ఆమోదం తెలిపాలని రాష్ట్ర ప్రభుత్వం మంత్రి నితిన్ దృష్టికి తెచ్చినట్లు తెలుస్తోంది. గతంలోనే వీటికి సంబంధించి ప్రతిపాదన లు సమర్పించామని సీఎం చంద్రబాబునాయుడు సైతం కేంద్ర మంత్రికి గుర్తు చేసినట్లు సమాచారం. ఇలా రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి కడప జిల్లా మీదుగా వెళున్న జాతీయ రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చొరవ చూపుతోంది. కేంద్రంపై ఒత్తిడి చేస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న పనులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనా ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపి మంజూరు చేస్తే జిల్లా రూపురేఖలు మారిపోవడం ఖాయం.

## అనుమతుల్లేని లేఅవుట్స్

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం, రంపతాడు పంచాయతీలోని, కడప పులివెందుల ప్రధాన రహదారిలోని (యోగి వేమన యూనివర్సిటీ బైపాస్‌లో) కొద్దిమంది వెంచర్లు వేయటానికి సన్నద్ధమవుతూ భూమి చదును చేసి జెండాలు పాతటం గమనార్హం. వారు తీసుకున్న భూమిలో దాదాపు రెండు ఎకరాల మేర చెరువుకు సంబంధించిన కాలువలు కబ్జాకు గురవుతున్నా (179, 180 సర్వే నెంబర్లలో ) పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై రంపతాడు పంచాయతీ సెక్రటరీని సంప్రదించగా ఎన్వోసీ కానీ, అప్రూవల్ కానీ ఇవ్వలేదని ఈ విషయంపై ఎంపీడీవోకి తెలిపామని ఆపై మాకు ఏమీ తెలియదని చెప్పటం గమనార్హం. అలాగే వీఆర్వోను సంప్ర దించగా నేను ఈ మధ్యనే వచ్చానని మీకు ఏ సమాచారం ఇవ్వలేనని చేతులెత్తేశారు. ఇక తహసిల్దారు వారిని సంప్రదించగా ఉన్నంత మేరకు గుర్తించి పై అధికారులకు లెటర్ పంపడం జరిగిందని తెలిపారు.

## కరువు సీమపై కుముద్వతి నది పరవళ్ళు!!

(మొదటి పేజీ తరువాయి)

తెలుపుతున్నారు పంట చేతికి వచ్చేంతవరకు ఎకరాకురూ30,000 వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది ఆ వచ్చే పంట దిగుబడులు అనుకున్న మేర వస్తేనే రైతులు గట్టెక్కిపరిస్థితి ఉంది పై ప్రాంతాల నుంచి వచ్చే వరద జలాలతోకుందూనది ఉధృతంగా ప్రవహిస్తోంది ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లోనే కాకుండా వేసవికాలంలో కుందూ నదిని నమ్ముకునిరెండవ పంట సాగులో వరి పంటనే సాగు చేస్తారు ఈ ప్రాంతం నుంచి దూర ప్రాంతాల గ్రామాల రైతులు పశుగ్రాసం కొనుగోలు చేసి తీసుకు వెళుతూ ఉంటారు ఈ పరివాహ గ్రామాల్లో అటు తాగునీరు పంట సాగు బోర్లలో నీరు సమృద్ధిగా ఉండటం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంది.

## సిద్దవటం ఏపీ ఎన్జీజివో ఎన్నికలు ఏకగ్రీవం

**అధ్యక్షునిగా సుబ్బారాయుడు, కార్యదర్శిగా సి. హైమావతి**



**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** ఈరోజు సిద్దవటం తాలూకా యూనిట్ ఎన్నికలకు. ఎన్నికల అధికారిగా టీ.తిమ్మా రెడ్డి సహాయ ఎన్నికల అధికారి వి.పోల్‌రెడ్డి పరిశీలకులుగా డి.రవికుమార్‌గా జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు నియమించారు, ఈరోజు స్థానిక ఏపీ ఎన్జీజి వో కార్యాలయం నందు సిద్దవటం తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహించారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిలు గా జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, విచ్చేసారు, ఎన్నికల అధికారి టీ తిమ్మరెడ్డి మాట్లాడుతూ సిద్దవటం యూనిట్ తరపున మొత్తము 12 మంది కార్యవర్గ సభ్యులు నామినేషన్ వేయవలసి ఉండగా 12 మంది సభ్యులు మాత్రమే నామినేషన్ వేయడంతో ఎన్నికల అధికారి 12 స్థానాలకు ఒక్కొక్కరు రావడంతో పోటీ లేకుండా అందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తిమ్మా రెడ్డి ప్రకటించారు. ప్రెసిడెంట్ జె.సుబ్బారాయుడు, సహాధ్యక్షులు వై. ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా యం.ఎల్. యానాదయ్య, పి. భాస్కర్ రెడ్డి, పి.శారదా, కె.పవన్ కుమార్, కార్యదర్శి సి.హైమావతి, జాయింట్ సెక్రటరీలుగా ఎస్. అంజనమ్మ, బి. సల్మాన్ రాజు, పి.లక్ష్మి నరసమ్మ, పి. వెంకటరమణ, కోశాధికారిగా పి. నాగేశ్వరరావులు ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు ఈ కార్యవర్గము మూడు సంవత్సరములు కొనసాగుతుందని తెలిపారు. ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు మాట్లాడుతూ పెండింగ్ డిఏలు పిఆర్సి సరెండర్ బిల్లులు మెడికల్ డిపార్ట్మెంట్ ఎఫ్ టి ఏ బిల్లులు త్వరలో రాష్ట్ర సంఘము, ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టి.శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి నిత్య పూజయ్య, సీటీ వైస్ ప్రెసిడెంట్ పద్మనాభం, యన్‌జిజివో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదినారాయణ రెడ్డి, బీటెక్ రవిలది పేకాట రాజకీయం

**100 కోట్ల ఎలక్షన్ ఫండ్ కోసం తన సతీమణి రంగంలోకి దింపిన బీటెక్ రవి**

**వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిషోర్ బూసిపాటి**




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మరియు బీటెక్ రవి లది పేకాట రాజకీయమని, కేవలం ఒక జడ్పీ స్థానానికి సంబంధించి ఎన్నిక కోసం చంద్రబాబు ఇస్తానన్న 100 కోట్ల కోసమే బీటెక్ రవి తన సతీమణిని అభ్యర్థిగా రంగంలోకి దింపడం జరిగిందని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బూసిపాటి కిషోర్ పేర్కొన్నారు. పులివెందుల జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి నేటి వరకు చోటు చేసుకున్నటువంటి సంఘటనపై స్పందిస్తూ పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో రాజకీయ ఆట జరగడం లేదని, జూదగాళ్ల ఆట జరుగుతోందని, ఎన్నిక చిన్నది అయినా ఇక్కడ ఎదో అద్భుతం జరగబోతుందని రాష్ట్ర స్దాయిలో టిడిపి తప్పుడు ప్రచారం చేస్తోందని, పులివెందుల అనేది ఎంతో మహనీయులైన గజ్జల మల్లారెడ్డి, ప్రముఖ కమ్యూనిష్టు నాయకుడు వెంకటసుబ్బారెడ్డి, గొప్ప నేత వైయస్ రాజశేఖరరెడ్డి దేశానికి అందించిన గొప్ప ప్రాంతమని, అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఎదిగిన నేతల నియోజకవర్గమని, ఇలాంటి నియోజకవర్గంలో జడ్పీటీసీ ఎన్నికల్లో ఓటర్లను గందరగోళంలోకి నెట్టాలని టిడిపి, బిజేపి నేతలు ప్రయత్నిస్తున్నారని, ప్రజాసమస్యలు, అభివృద్ధి పక్కన పెట్టి పేకాట రాజకీయం నడిపిస్తున్నారని, పేకాట రాజకీయంలో భాగంగానే మీసాలు తిప్పి ప్రజలను రెచ్చగొట్టి ప్రయత్నం చేస్తూ రెండు రోజులు రాజకీయం, ఐదు రోజుల పేకాటడమే తెలుసునని, ప్రజలను రెచ్చగొట్టి రాజకీయం చేయడమే తప్ప వీళ్లకు నిజమైన రాజకీయం తెలియదని, పేకాట రాయుళ్లు ఎప్పుడు పోలిటిషన్ కాలేరని, కేవలం బీటెక్ రవి 100 కోట్లు తన ఖాతాలో వేసుకునేందుకే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, పులివెందులలో టీడీపీ గెలవదని అందరికీ తెలుసనని, పులివెందుల ప్రజలు ఆలోచించి ఓటు వేయాల్సిన ఎన్నికలని, వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన పనులు ఎంతవరకు పూర్తి చేశారో బిటెక్ రవి చెప్పాలని, పులివెందుల మెడికల్ కళాశాలకు మెడకల్ సీట్లు కేంద్రం ఇస్తే, మెడికల్ సీట్లు వద్దని లేఖ రాసిన ప్రభుత్వం మీ కూటమి ప్రభుత్వమని, మెడికల్ సీట్లు కావాలని గానీ, పులివెందులలో ఆగిపోయిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని గానీ అడిగే దమ్ము ధైర్యం బీటెక్ రవికి లేదని, అభివృద్ధి గురించి అడిగే దమ్ము లేని వాళ్ళు ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల ముందుకు వస్తున్నారని, పులివెందుల జడ్పిటిసి లో వైసీపీ అభ్యర్థి గెలుపు చంద్రబాబుకు, పేకాటరాయుళ్లకు ఓ చెంప దెబ్బ అని, ఎన్నికల్లో వైసీపీ గెలిస్తే ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల వైసీపీ ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్, వైసీపీ వైద్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి డా . పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి వర్ధంతి

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణం ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో ఎద్దులఈశ్వర్ రెడ్డి వర్ధంతినిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యం లో గౌరవ అధ్యక్షులు సఫా, ఫిరోజ్ మండల అధ్యక్షులు రఫీ మండల కార్యదర్శి హు స్సేన్ భాష ఇన్సాఫ్ కమిటీ ట్రెజరీ చాంద్ బాషా సిపిఐ మండల కార్యదర్శి రవికు మార్, కలసపాడు మండల కార్యదర్శి సునీల్ కుమార్‌లు మాట్లాడుతూ కడప పార్లమెంటు ఏర్పడిన తర్వాత మొట్టమొదటి పార్లమెంట్ సభ్యులు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి అని, ఈతరం కమ్యూనిస్టు నాయకులు ఆయన గొప్ప ఆదర్శ వాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ కార్యకర్తలు ఏ భాష ఇంతియాజ్ షేక్ పీరా మహబూబ్ బాషా అల్తాఫ్ మహబూబ్బాషా సోహెల్ కాజా అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



# సమ సమాజ స్థాపనే ఎద్దుల ఈశ్వర్ రెడ్డికి ఘనమైన నివాళి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్. నాగ సుబ్బారెడ్డి. ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గారి 39వ వర్ధంతిని సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం( ఏఐకేఎస్) ఆధ్వర్యంలో వీణా విజయరామరాజు కాలనీ లో ఘనంగా నిర్వహించారు. ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గారి చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్. నాగ సుబ్బారెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్ . నాగ సుబ్బారెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ 1915 వ సంవత్సరం జమ్మలమడుగు తాలూకా పెద్ద పసుపుల గ్రామంలో ఒక పెద్ద భూస్వామ్య కుటుంబంలో ఎద్దుల ఈశ్వర్ రెడ్డి జన్మించడం జరిగిందని. అనంతపురంలో డిగ్రీ విద్యను అభ్యసించి కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు ఆకర్షితుడై కాంగ్రెసులో చేరి చెన్నూరు సత్యాగ్రహంలో కూడా పాల్గొనడం జరిగిందన్నారు. తరువాత కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితుడై ఆ జన్మ బ్రహ్మచారిగా చివరి తుది శ్వాస వరకు కమ్యూనిస్టు గానే జీవించాడని, కమ్యూనిస్టుగానే మరణించడం జరిగిందన్నారు. 1952 - 1977 మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీ తరపున నాలుగు పర్యాయాలు కడప పార్లమెంటు సభ్యులుగా, ఒక పర్యాయం ఏపీ . శాసనమండలి సభ్యులుగా ఎన్నికై కడప జిల్లా ప్రజలకు ఇతోదికంగా సేవ చేయడం జరిగిందన్నారు. మైలవరం డ్యామ్, చెన్నూరు సుగర్ ఫ్యాక్టరీ, ఎర్రగుంట్ల సిమెంట్ కర్మాగారం, కడపలో ఆల్ ఇండియా రేడియో స్టేషన్ ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని సాధించడంలో ఆయన పాత్ర ఎనలేనిదని, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సాధించడంలో నాటి పార్లమెంటు సభ్యుడుగా కీలక పాత్ర పోషించాడన్నారు, తనకు సంబంధించిన 600 ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి ఒక మంచి కమ్యూనిస్టు అంటే ఏమిటో నిరూపించి చూపాడని, 1986 సంవత్సరం ఆగస్టు 3 మరణించే వరకు రైతుల , బడుగు, బలహీన, వెనకబడిన దళిత వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన వాడు, కడప జిల్లా కమ్యూనిస్టు నాయకులలో అగ్రగన్యుడు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి అని వారుకొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు బీ. వి. శ్రీనివాసులు, బి. పీరయ్య, సిపిఐ మైదుకూరు మండల సహాయ కార్యదర్శి ఎం. విజయమ్మ, బ్రహ్మంగారిమఠం మండల సహాయ కార్యదర్శి చేజర్ల రవి, సిపిఐ మైదుకూరు పట్టణ కార్యదర్శి డి. సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శి పి. పవన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ నాయకులు బలరాం నాయక్, ఎస్సీ, ఎస్టి పోరం నాయకులు నాగార్జున, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటరమణ, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు పుల్లయ్య, నరసింహులు, మల్లికార్జున, సాలమ్మ, సుబ్బమ్మ, దానం, ఎలక్ట్రీషియన్ భాష, రామాంజనేయులు, హుస్సేన్, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# మురికి కాల్వల్లో చెట్లు తొలగించాలి

## కార్పొరేషన్ కమీషనర్‌కు వినతి




**కడప, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని 8వ డివిజన్ శంకరాపురంలో మురికీ కాల్వలకు అనుకోని చెట్లు వేయడం కాల్వలపై, పూర్తిగా బండలు వేయడం వలన, చేట్ల వేర్లు మురికి కాల్వల్లోకి చోచ్చుకోని పోవడంచే ఆ మురికి కాల్వలు బాగా దెబ్బతిని కాల్వలు లేకుండా పోతున్నాయి. అందువల్ల మురికి కాల్వల్లోని మురికి నీరు సరిగా పోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే వాటిని తక్షణమే ఆ చెట్లును తోలగించాలని నగర కర్పొరేషన్ కమీషనర్‌ను కోరుతున్నామని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. కడప కార్పొరేషన్ లోని శంకరాపురం 8వ డివిజన్ పరిధిలోని శ్వేత హాస్పిటల్, మరియు సుబ్బారెడ్డి నర్సింగ్ హెూం, కు మధ్యలో ఉండే వీదిలో కాల్వలపైన మూతలు వేయడంతో ఆ చేట్లు వలన వాటి వ్రేళ్ళు కాల్వల్లో కి వెళ్లి పూర్తిగా కాల్వలు పాడైపోయాయన్నారు. అదేవిధంగా పూర్తిగా వారి ఇండ్ల ముద్దర మురికి కాల్వవలపై పూర్తిగా బండలు వేయటం వలన, మూరికీ కాల్వలు అక్కడ అక్కడ పూర్తిగా పడిపోయాయి. అందువల్ల మురికి కాలువల్లో మురికి నీరు సరిగా పోనందున దుర్గంధ భరితమైన చెడు దురువాసన వస్తుందని దాని వల్ల సీజనల్ వ్యాదులు వస్తున్నాయి. ప్రజలు చాలా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వారి ఇండ్లలో చేట్లు వేసుకోవాలి కాని అలా కాకుండా ప్రభుత్వ నిధులతో నిర్మించిన రోడ్లల్లో కాలువల్లో, చేట్లు వేయటంఏంటని ప్రశ్నిస్తున్నారు. ఆ చెట్లు వలన మురికి కాలువలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ విషయాన్ని అక్కడి ప్రజలు కార్పొరేషన్ అధికారులు కు, మరియు శానిటరీ కార్యదర్శికి తెలిపినా శూన్యమన్నారు. వారు కూడా వచ్చి చూశారు. ప్లానింగా వారికి చేప్పుతామని చూసి వెళ్లారు. సచివాలయం ప్లానింగ్ విభాగం వారు కూడా చూసి వెళ్లారు. కాని చెట్లు మాత్రం తొలగించలేదన్నారు. మురికి కాలువల్లో, రోడ్లుల్లో చేట్లు వేయచ్చా? మురికి కాలువలపై పూర్తి గా కాంక్రీట్ తో తయారు చేసిన బండలను వేసి (బ్లాక్) చేయవచ్చా? వారి స్థలంలో చేట్లు వేసుకోవడం వల్ల ఎవ్వరికి ఇబ్బంద్దులు ఉండవని మరి వాళ్ల ఇంటిలో కాకుండా బయటి స్థలం ప్రభుత్వ నిధులతో ఖర్చు చేసి నిర్మించబడిన మురికి కాలువల్లో, మరియు రోడ్లుల్లో చేట్లు వేయవచ్చా అని ప్రశ్నింస్తున్నారు. వెంటనే కార్పొరేషన్ అధికారులు వీదిలో ఉన్న చేట్లును తొలగించాల్సిందిగా అక్కడి స్థానిక ప్రజలు కోరుచున్నారు.

# మలకత్తువ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

## మండల ఉపాధ్యక్షులు సీఎం భాష



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల లో ఆదివారం మండల ఉపాధ్యక్షులు సీఎం భాష అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మలకెత్తువ ఆక్రమణకు గురిందని ఆక్రమణదారులపై రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. మండలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను కోరారు. ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే నిధులను కేటాయిస్తామన్నారు. అలాగే గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని హెల్త్ డిపార్ట్మెంట్ వారిని కోరారు. పట్టణంలో రెండు మూడు చోట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు ట్రాఫిక్ కు అంతరాయంగా ఉన్నాయని వాటిని తొలగించాలన్నారు. యూరియా, పాస్పెట్ దుకాణదారులు అధిక ధరలకు అమ్ముతున్నారని, అలాగే ఆయా దుకాణాలలో ధరల పట్టిక ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని ప్రస్తుతము జరుగుతున్న నాలుగు లైన్ల విస్తరణ పనులు నత్తనడకగా జరుగుతాఉన్నాయని అధికారులు కాంట్రాక్టర్ దానిపై దృష్టి సారించి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ కోరారు. కమ్మవారిపల్లెలో నీటి సమస్య ఉందని అందుకు బోరు ఏర్పాటు చేయమని ఎంపిటిసి కల్వకురి రమణ కోరారు. గానుగపెంట పంచాయతీలో అన్ని అర్హతలు ఉన్న 17 మంది పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తించలేదని సమస్యను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

# కుక్కలు దండి,, నియంత్రణ లేదండి



**కడప రూరల్,మేజర్‌న్యూస్:** నగరంలో వీధి కుక్కల స్వేర విహారం జనాలకు భయం కలిగిస్తుంది. ఆరుబయట పిల్లలు ఆడుకోవాలని వెళితే, ఎక్కడ కుక్కల బారిన పడతారేమోనన్న భయం కలిగిస్తుంది. ఎక్కడపడితే అక్కడ కుక్కలు పదుల సంఖ్యలో సంచరిస్తూ పెద్దలను, పిల్లలను కరిచి గాయపరుస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ చికెన్ దుకాణాదారులు కోళ్ల వ్యర్థాలను పారవేయడంతో వాటిని తింటున్న కుక్కలు అలవాటుగా పెరటి కోళ్లను వెంటాడి తింటున్నాయి. ఈ కారణంగా వేల రూపాయలు కోళ్ల ద్వారా వచ్చే రాబడిని కోల్పోతున్నామని కార్పొరేషన్ లోకి విలీనమైన గ్రామాల్లోని ప్రజలు వాపోతున్నారు. రాత్రి అయితే కుక్కల అరుపులతో నిద్ర కరువైందని, ఏ వీధికి వెళ్ళినా కుక్కలతో భయపడాల్సి వస్తుందని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆదమరిస్తే గొర్రెలను, మేకలను వదిలిపెట్టడం లేదని పెంపకం దారులు నుండి వినవస్తున్నాయి. కుక్క కాటు వల్ల వచ్చే రేబీస్ వ్యాధి ప్రాణాలను సులువుగా తీయగలదని తెలిసిన కుక్కలను నియంత్రించకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# టమాటా తినడంవల్ల కలిగే ఉపయోగాలు ఊహించలేనంత లాభం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కూరగాయల్లో ఎక్కువగా వాడేది టమాటా. ఇది లేకుండా ఏ కూర తయారుకాదంటే అతిశయోక్తి కాదు. మొన్నటివరకు దేశవ్యాప్తంగా టమాటా ధరలు మండిపోయిన సంగతి తెలిసిందే. తాజాగా ధరలు తగ్గికిలో రూ. 10కు చేరుకున్నాయి. టమాటాల్లో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ కే. విటమిన్ 6, ఫోలేట్, పొటాషియం, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వ రం, రాగి, ఫైబర్స్, ప్రొటీన్, లైకోపీన్ వంటి సేంద్రీయ సమ్మేళనాలు ఉంటాయి. టమాటాను ప్రతిరోజు తినడంవల్ల ఎన్నో రోగాల నుంచి మనల్ని మనం రక్షిం చుకోవచ్చు. టమాటాల్లో ఉండే లైకోపీన్ గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అలా గే జీర్ణ సమస్యలు పరిష్కారమ వుతాయి. వీటిల్లో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉం టుంది. మలబద్ధకం, విరేచనాలను ఇవి నివారిస్తాయి. లుటిన్, లైకోపీన్ వంటి ప్రధానమైన కెరోటినాయిడ్లు టమాటాల్లో ఎక్కువగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే టమాటాలను రెగ్యులర్ గాతీసుకోవాలి. దీనివల్ల కళ్లు ఎంతో ఆరోగ్యంగా ఉంటాయి. టమాటాను ప్రతిరోజు తీసు కోవడంవల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. మాలిక్యులర్ క్యాన్సర్ రీసెర్చ్ జర్నల్ లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం ఇందులో ఉండే బీటాకెరోటిన్ తీసుకో వడంవల్ల ప్రొస్టేట్ క్యాన్సర్ కణితిని పెరగకుండా నిరోధిస్తుంది.

# కడపలో రాయల్ఓక్ బ్రాండు ఫర్నీచర్ ఆవిష్కరణ

**కడప - మేజర్న్యూస్:** కడప నగరంలోని బిల్టప్ సర్కిల్ సమీపంలో సుమారు 19,000 చదరపు అడుగుల విస్తీర్ణం లో అద్భుతమైన భారతదేశంలోని ప్రముఖ బ్రాండు రాయల్ఓక్ ఫర్నీచర్ స్టోర్ ఆదివారం ప్రారంభించారు. ఈ స్టోర్ ఆవిష్కరణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాయల్ఓక్ బ్రాండు ఉనికిని బలోపేతం చేసినది. అంతేకాక కడప పరిసర ప్రాంత ప్రజలకు వారి ఫర్నీచర్ అవసరాలకు చక్కని పరిష్కారాలను సూచిస్తుంది. ఈ ప్రతిష్టాత్మక స్టోర్ ఆవిష్కరణ కార్యక్రమంనకు రాయల్ఓక్ ఇన్ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ సుబ్రహ్మణ్యం, మేనేజింగ్ డైరక్టర్ మదన్ సుబ్రహ్మణ్యం హాజరైనారు. అదేవిధంగా కిరణ్ చబారియా, రాయల్ఓక్ ఫ్రాంచైజ్ హెడ్, తమ్మయ్య కొటేరా, రాయల్ఓక్ విఎం & ఎన్ఎస్ఓ కేపీ.వినోద్, ఆంధ్ర & తెలంగాణా రాయల్ ఓక్ హెడ్, ఫ్రాంచైజీ యజమానులు నాని & మోనికా ఈ ప్రారంభోత్సంలో పాల్గొన్నారు. ఈ సువిశాలమైన రాయల్ఓక్ బ్రాండు స్టోర్ నందు ఇంటిని అందంగా విలాసవంతంగా గొప్పగా ప్రతిబింబించు విధంగా ఇంటికి మరియు ఆఫీసుకు అవసరమైన అన్ని రకాల లివింగ్ రూమ్, డైనింగ్ హాల్, బెడ్ రూమ్, కిచెన్ రూమ్, వెలుపల వేసుకునే ఫర్నీచర్, ఆఫీసు ఫర్నీచర్ మొదలైనవి ఇప్పుడు కడప పరిసర ప్రాంతాల వారికి ఆకర్షనీయమైన ధరలలో లభిస్తాయి. వారి ఫర్నీచర్ కలలను సాకారం చేస్తుంది. రాయల్ఓక్ ఫర్నీచర్ చైర్మన్ విజయ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మా ఫ్రాంచైజ్ పార్టనర్ నానితో కలసి ఆంధ్రప్రదేశ్ లోని కడపలో మరో అద్భుతమైన స్టోర్ ప్రారంభించటం ఎంతో గర్వంగా ఉంది. నానికి మా అభినందలు తెలియచేస్తున్నాను అన్నారు. దేశ వ్యాప్తంగా మా బ్రాండు స్టోర్స్ విస్తరించు ప్రణాళికలో భాగంగానే ఈ కడప స్టోర్ ప్రారంభించామని ఇది ఈ ప్రాంతా విలువైన ఖాతాదారుల అన్ని రకాల ఫర్నీచర్ అవసరాలను తీరుస్తుందని విశ్వసిస్తున్నాము అన్నారు. రాయల్ఓక్ ఎల్లప్పుడూ




నాణ్యమైన ఉత్తమ ఫర్నీచర్ అందించుటలో ముందు నిలుస్తుంది అన్నారు. ఈ రాయల్ఓక్ స్టోర్ను అందంగా రూపుదిద్దటమే కాక ఇక్కడ కంట్రీ కలెక్షన్ ఫర్నీచర్ తోపాటు అమెరికా, ఇటలీ, మలేషియా వంటి దేశాలను తెచ్చిన అత్యున్నత నాణ్యమైన ఫర్నీచర్ రకాలను అందుబాటులో ఉంచారు.గృహ సౌందర్యాన్ని పొందికగా అమర్చిన ఫర్నీచర్ తోటి మరింత ఆధునికంగా మరియు విలాసవంతంగా చూపటమే రాయల్ఓక్ ఫర్నీచర్ ప్రత్యేకత. రాయల్ ఓక్ లక్షలాది ఖాతాదారుల జీవన శైలి ఫర్నీచర్ అవసరాలను తీరుస్తున్నాది. రాయల్ఓక్ కాశీరు నుండి కన్యాకుమారి వరకు మరియు గుజరాత్ నుండి నాగాలాండ్ వరకు అన్ని మెట్రో, టైర్-2 & టైర్-3 నగరాలలో విస్తరించి ఉన్నది. సుమారు 200 పైగా స్టోర్స్ కలిగి ఉన్నదన్నారు.

# యర్రబల్లె చెరువుకు ఉన్న దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించిన బీటెక్ రవి

**పులివెందుల, మేజర్న్యూస్ :** తలుపుల మండలం దాంపల్లె వద్ద ఉన్న హెచ్ ఎన్ ఎస్ ఎస్ 420.2 కె ఎమ్ ఎమ్ నుంచి దాదాపు 15 కిలో మీటర్ల దూరం ఉంది ఎర్రబల్లె చెరువు ఇద్దరు సిఎంలుగా పని చేసిన కూడా యర్రబల్లె చెరువుకు నీళ్లు వదలకపోయారు .యర్రబల్లె, నలపురెడ్డిపల్లె,మోటున్నతల పల్లె గ్రామాల ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బీటెక్ రవి దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రబల్లె చెరువుకు నీటిని నింపడానికి ప్రస్తుతం ఉన్నటువంటి యొక్క చిత్రావతి రైట్ బ్రాంచ్ కెనాల్ నుంచి కేవలం ఎత్తిపోతల పథకం ద్వారా సఫిషి యంట్ వాటర్ ఇవ్వలేక పోతునందున వలన దీనికి హెచ్ ఎన్ ఎస్ ఎస్ నుండి జి ఎన్ ఎస్ ఎస్ నుంచి వయా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా మెయిన్ కెనాల్ 386 వద్ద పంప్ చేస్తారు అక్కడ నుంచి 420.2 కె ఎమ్ వద్ద గల ఒక వెంట్ ను ఏర్పాటు చేయడం ద్వారా రోజుకు 30 కూసెక్కులు నీటిని ఎర్రవల్లె చెరువు తరలించవచ్చు .ఇప్పటికే, మేము కడప జిల్లా పర్యటనకు సీఎం చంద్రబాబు వచ్చినప్పుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఈ విషయాన్ని సూచించినప్పుడు. సిఎం మరియు నీటిపారుదల అధికారులు. అన్ని అధికారుల పర్యవేక్షణలో, సిఎం సూచనల మేరకు, అన్ని అధికారులు కలిసి యర్రబల్లె చెరువుకు నీరును అనుసంధానించడానికి ఏ ప్రదేశంలో వెంట్ను ఏర్పాటు చేయాలో నిర్ణయించారు. మేము రెండు నుండి



మూడు రోజుల్లో ఈ వెంట్ను ఏర్పాటు చేస్తున్నాము. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువకు ఎప్పుడు నీళ్లు వచ్చిన కూడా యర్రబల్లె చెరువుకు నీళ్లు విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.తద్వారా యర్రబల్లె పరిసర గ్రామాలు అయినటువంటి అన్ని గ్రామాలకు భూగర్భ జలాలు సమృద్ధిగా లభిస్తాయి. ఇంతటితో శాశ్వతంగా సాగునీటి సమస్య, తాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పుష్ప నాథ్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా మెగా డాన్స్ కాంపిటీషన్

## మెగాస్టార్ చిరంజీవి అభిమానులు

**కడప, మేజర్న్యూస్ :** ప్రముఖ సినీ హీరోగా ప్రపంచ వ్యాప్తంగా విశేష ఆదరణ గుర్తింపు పొందిన పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి అభిమానులుగా ఆయన జన్మదిన మాసోత్సవాన్ని పండుగ వాతావరణంలో అఖిల భారత చిరంజీవి యువత కడప జిల్లా అధ్యక్షులు పండ్రా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని మెగాస్టార్ చిరంజీవి అభిమానులు తెలిపారు. చిరంజీవి జన్మదిన మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కడప నగరంలో డ్యాన్స్ కాంపిటిషియన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జనసేన నాయకులు తుంగ రమణయ్య, తెలుగు జర్నలిస్ట్ ఫోరం జిల్లా కన్వీనర్ ప్రముఖ జర్నలిస్ట్ ఉప్పు శ్రీకాంత్, ప్రముఖ డాక్టర్ బోదనపు సౌజన్య, జనసేన సర్పంచ్ కారుమంచి సంయుక్త, ఏపీ హైకోర్టు అడ్వకేట్ మంత్రి కిరణ్ కుమార్, ప్రముఖ సంఘ సేవకులు ఎస్ మహమ్మద్ రఫీ, ప్రముఖ డాన్స్ మాస్టర్ హరి జాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీరంగంలో చిరంజీవికి విశేష గుర్తింపు పొందన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులు మన్ననలు పొందిన ఒకే ఒక్క నటుడు చిరంజీవిగా పేర్కొంటారన్నారు. ఒకవైపు సినిమాల ద్వారా తమ అభిమానులను అలరిస్తూనే మరోవైపు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏకైక నాయకుడు చిరంజీవి అన్నారు. బ్లడ్బ్యాంకు ఏర్పాటు చేసిన ఎంతోమందికి ప్రాణదానం చేసిన ఘనత ఒక్క చిరంజీవికే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో ఆయన అందించిన సామాజిక సేవలు మరువలేనివన్నారు. అటువంటి మెగాస్టార్ అభిమానులుగా తామెంతో గర్వపడుతుంటామని తెలిపారు. ఈ క్రమంలో ఆయన జన్మదినం మే 22వ తేది నేపథ్యంలో నెలరోజులపాటు తాము మాసోత్సవాలు నిర్వహిస్తూ రక్తదాన శిబిరాలు, చెట్లునాటడం, చిన్నపిల్లలకు డ్యాన్స్ కాంపీటిషన్, విద్యార్థులకు వివిధ పోటీల నిర్వహణ, అన్నదానం తదితర కార్యక్రమాలునిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ విషయంగా కడపకు చెందిన మెగాస్టార్ అభిమాని రంజిత్తోపాటు ఆయన సహచరులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో చిరంజీవి అభిమానులుగా తామంతా ఆయన చూపిన బాటలో పయనించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ నాయక్, చైతన్య, శ్రీకాల ప్రవీణ్ కుమార్, అంజి, శేషు రాయల్, నాగరాజ్, గీతం నవీన్ కుమార్, కోటపాటి వెంకటేష్, బాలు నాయక్, కుమార్ నాయక్, సుధీర్, గోపాల్, గోగు భరత్, తిరుమల శెట్టి సిద్దు, పసుపులేటి సన్నీ, వెంకటేష్, శీను, తరుణ్, మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారాన్ని ప్రారంభించిన మారెడ్డి లతా రెడ్డి

## ఆదరించి గెలిపించండి



**పులివెందుల, మేజర్న్యూస్ :** పులివెందుల మండలంలో జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారాన్ని పులివెందుల మండల జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పులివెందుల మండలంలోని అచ్చవెల్లి గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కానేపల్లి, అచ్చవెల్లి గ్రామాల్లో కడపజిల్లా కూటమి నాయకులు కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ,పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన పులివెందుల జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నన్ను గెలిపిస్తాయి అని కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంది అని పులివెందుల మండల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుంది అని తెలియజేసారు. పులివెందుల మండలంలోని అచ్చవెల్లి పంచాయతీలోని ఉప్పరాంపల్లి గ్రామంలో రామాంజనేయులు, సుబ్బారాయుడు, జె.నరేంద్ర, జయరాజు, ప్రసాదు, గంగాధర్, చిన్న గంగాధర్, బాబు, రామకృష్ణ 10 కుటుంబాలు కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం పై అవగాహన కోసం వికసిత ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** రక్తదానం పై అవగాహన కోసం వికసిత ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని కడప జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, కడప జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్ తెలిపారు. కడప అన్నమయ్య జిల్లా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్త వారోత్సవాల రెండో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా రక్తదాన శిబిరాలు నిర్వహించిన ప్రొద్దుటూరుకు చెందిన వికసిత ఫౌండేషన్ వారిని శనివారం సాయంత్రం కలెక్టరేట్ లో జరిగిన రక్త వారోత్సవాల విజయోత్సవ సభలో కడప జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, కడప జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్, పలు బ్లడ్ బ్యాంక్స్ మెడికల్ ఆఫీసర్ ప్రశంసా పత్రం తో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ రక్తదానం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలుసుకొని పలు ప్రాంతాల్లో రక్తదానం చేయడంపై మంచి అవగాహన కల్పించడమే కాకుండా రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు అభినందనలు అన్నారు. ఈ సందర్భంగా వికసిత ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీదేవి మాట్లాడుతూ ఇంతటి మహెూత్తమైన కార్యక్రమంలో నేను పాలుపంచుకోవడం మరియు రక్తదానంపై ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం నాకెంతో ఆనందంగా ఉందని ఈ యొక్క గొప్ప విజయాన్ని గుర్తించి జిల్లా యంత్రాంగం ప్రశంసా పత్రం తో సత్కరించినందుకు ఆనందంగా ఉందని కొనియాడారు.

# 7071మంది రైతులకు పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ డబ్బులు జమ

## మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి

**దువ్వూరు, మేజర్న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత పిఎం కిసాన్ పథకం యొక్క నిధులు విడుదల దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఎం కిసాన్ పథకం నిధులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతన్నలందరికీ 7వేల రూపాయలు అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం నిధులు విడుదల అయి నట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి తెలిపారు. పిఎం కిసాన్ పథకం కింద 2000 రూపాయలు మరియు అన్నదాత పథకం కింద 5000 రూపాయలు తొలి విడతలో భాగంగా రైతులకు అందిస్తున్నారు.దువ్వూరు మండలానికి సంబంధించి 7071 మంది రైతులకు గాను 4 కోట్ల 94 లక్షల 99 వేల రూపాయలు రైతన్నలకు లబ్ధి చేకూరినదిఅని మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి తెలిపారు.



# జడ్పిటిసి ఎలక్షన్స్ బూతులను చెక్ పోస్ట్ లను తనిఖీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఎలక్షన్స్ ఆర్ ఓ మరియు సి ఐ చాంద్ భాషా,ఆర్ డి ఓ,ఎమ్ పి డి ఓ,ఎమ్ ఆర్ ఓ జడ్పిటిసి ఎలక్షన్స్ కు సంబంధించినటువంటి బూతులను చెక్ పోస్ట్ లను ఆదివారం తనిఖీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ నెల లో జరగనున్న జడ్పిటిసి ఎలక్షన్స్ సంబంధించి సంబంధిత అధికారులతో కలిసి చెక్ పోస్ట్ ల వద్ద డబ్బు, మద్యం అక్రమ రవాణా జరగకుండా పకడ్బందీగా వాహనాల తనిఖీలు చేపడుతూ అదేవిధంగా పోలింగ్ కేంద్రాల్లో కావలసిన ఏర్పాట్లను ఎటువంటి అవాం ఛనీయ కార్యక్రమాలు జరగకుండా పగడ్బందీగా తనిఖీలు నిర్వహిం చడం జరుగుతుందని, ఆయా గ్రామ పంచాయతీలలో ప్రశాంత వాతా వరణంలో ప్రజలు ఓట్లు వేసుకునే విధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు పరిశీలిం చడం జరుగుతుందని, నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రతి అధికారి ఓట్లు సజావుగా జరిగేటందుకు బాధ్యత రహితంగా పనిచేయాలని సంబం ధిత అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాస అంకాలమ్మకు విశేష పూజలు

## ప్రత్యేక అలంకారంలో అమ్మవారు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందల పట్టణ పరిధిలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి శ్రావణమాస రెండవ ఆదివారం ప్రత్యేక విశేష పూజలు ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయా స్తమాన అమ్మవారికి పంచామృ తాభిషేకం సహస్రనామార్చన కుంకుమార్చన తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ, అంకాలమ్మ తల్లికి ప్రతి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, వాటిలో భాగంగా శ్రావణమాసం పురస్కరించుకొని అంకాలమ్మ తల్లికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** భద్ర పురం గ్రామంలో విడుదల రామ్మోహన్ రెడ్డి మోపిదేవి క్లినిక్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగం గా ఈసీజీ 2 డి ఏకో తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అనంతపురం కు సంబంధించిన కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత గుండె శిబిరంలో దాదాపు150 మంది పేషెంట్లు పాల్గొ న్నారని, అందులో 11 మందిని మెరుగని చికిత్సలకు ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగిందని వైద్యాధికారి సందీప్ మేనేజర్ రామాంజనేయులు తెలి పారు.ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# అమ్మపాలు... అమృతం

**ముర్రుపాలతో వ్యాధి నిరోధక శక్తి**
**బిడ్డ ఎదుగుదలకు ఎంతో మేలు**
**ఈ నెల 7వ తేదీ వరకు కొనసాగనున్న తల్లిపాల వారోత్సవాలు**

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** అమ్మ అనే పదములోని ఆప్యాయత, అనురాగం, మురిపం అనే సుగుణాలు మిళితమై ఉన్నాయి. తల్లిపాలే పిల్లలకు అమృతం బిడ్డ శారీరక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి. నవజాతి శిశువుకు బలం చేకూర్చే ఆహారం తల్లిపాలే అని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ విషయం తెలిసినా చాలా మంది తల్లులు పిల్లలకు ముర్రుపాలు ఇచ్చేందుకు ఇష్టపడడం లేదు. అపనమ్మకం, అభద్రతభావం కారణంగా ఏదైతేనేమి బిడ్డకు పాలు అందించేందుకు అయిష్టత చూపుతున్నారు. ఫలితంగా పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గి భవిష్యత్తులో వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తల్లిపాలు ఆవశ్యకతను తెలుపుతూ ఏటా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ విస్తృత ప్రచారం చేపట్టింది. అందులో భాగంగా ప్రతి ఏటా ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు మొదటి వారాన్ని తల్లిపాల వారోత్సవముగా 1992లో ఐక్యరాజ్యసమితి నిర్దేశించి 210 దేశాలలో అమలు చేస్తోంది. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఆగస్టు ఒకటవ తేదీ నుంచి ఏడవ తేది వరకు ఆయా అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల ఆవశ్యకతను అంగన్వాడీ వర్కర్లు వివరించునున్నారు.

## పోషకాలు మెండ..



బిడ్డ పుట్టిన వెంటనే తప్పనిసరిగా తల్లిపాలన పట్టించాలి. ఆరు నెలల పాటు తల్లిపాలను మాత్రమే ఆహారంగా ఇస్తే బిడ్డకు తేలికగా జీర్ణం అవుతుంది. తల్లిపాలు శుభ్రముగా ఎలాంటి క్రిములు లేకుండా ఉంటాయి. శ్వాసకోశ, అలర్జీ ఆస్తమా, చర్మవ్యాధుల నుంచి పిల్లలను రక్షిస్తాయి. బిడ్డ మానసిక, శారీరక వికాసానికి అవసరమైన పోషకాలు అందిస్తాయి. రోజులో బిడ్డకు ఎనిమిది నుంచి పది సార్లు తల్లిపాలు ఇవ్వాలి ఆరు మాసాలు తర్వాత నుంచి బిడ్డకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలి. రెండేళ్ల వరకు క్రమం తప్పకుండా పాలు పెట్టాలి. ఇలా చేస్తే ఎలాంటి వ్యాధులు దరి చేరకుండా బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉంటుంది. కాన్పు అయిన కొద్ది రోజులు తల్లిపాలు చిక్కగా పశువు రంగంలో ఉంటాయి. వీటిని ముర్రుపాలు అంటారు. ఇందులో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. వీటిలో రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఉంటుంది. అలాగే విటమిన్ ఏ, బి లతోపాటు తగినంత ఐరన్ కూడా ఉంటుంది. ముర్రుపాలతో శిశువులు చక్కగా పెరుగుతారు. అప్పుడే పుట్టిన బిడ్డకు పేగులకు బలాన్ని ఇచ్చి జీర్ణశక్తిని పెంచడంతో పాటు తోడ్పడుతాయి. కామెర్లు విరేచనాలు ఉంటే ప్రమాదకరమైన రోగాల నుంచి కాపాడతాయి.

# కూటమి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ఘన విజయం సాధిస్తుంది

## సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ సభ్యుడు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే శివ ప్రసాద్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితము వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ వాళ్ళ నామి నేషన్లు చించి వేశారు ఇప్పుడు మేము ఆ సంప్ర దాయం కొనసాగించలేదు గతంలో పోలీ సులును అడ్డుపెట్టుకొని అధికారం ఉందని ఏకగ్రీవాలు చేసుకున్నప్పుడు తెలియదా మిలాగా కూటమి ప్రభుత్వం దౌర్జన్యం చేయలేదు స్వేచ్ఛగా ప్రజాస్వామ్య పద్ధతిలో అన్ని పార్టీల వారు నామినేషన్లు వేశారు కూటమి ప్రభుత్వం ఎక్కడ కూడా అడ్డు తగలలేదే ఎక్కడ కూడా వాళ్ళ లాగా మేము నామినేషన్ల పత్రాలు చింపలేదే మేము అలా చేయ నందుకు శివ ప్రసాద్ రెడ్డి బాధ పడుతున్నట్లు ఉన్నాడు అని ప్రశ్నించారు కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది అని కూటమి ప్రభుత్వం చేస్తున్న పరిపాలన మీద పులివెందుల ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని కూటమికి అండగా ఉంటామని జడ్పీటీసీ ఉప ఎన్నికలో కూటమి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి గారిని గెలిపించి తీరుతామని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు మాకు అందుతున్నాయి అని సుపరిపాలన అందిస్తుంది అని పులి వెందుల ప్రజలే అంటున్నారు అని పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు వ్యాఖ్యానించారు.

# వైఎస్ఆర్సిపి మున్సిపల్ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా మాడిశెట్టి శివ

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన వైఎస్ఆర్సిపి నూతన కమిటీ సభ్యులు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల పట్టణం కు చెందిన మాడిశెట్టి శివకుమార్ ను వైఎస్ఆర్సిపి మున్సిపల్ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి నూతన కమిటీ మున్సిపల్ విభాగ రాష్ట్ర కార్యదర్శి గా మాడిశెట్టి శివ కుమార్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా నిడిజివ్వి గ్రామంలో జమ్మలమడుగు మాజీ శాసనసభ్యులు డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి కలిసి పులమలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాడిశెట్టి శివ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మున్సిపల్ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక చేసిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి చేపట్టబోయే అన్ని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని పార్టీ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని మాడిశెట్టి శివ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండల జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు శెట్టిపల్లె రాఘురామిరెడ్డి, జి. వీర శివారెడ్డి

**దువ్వూరు మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం, చిన్న శింగనపల్లె గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి మండల కన్వీనర్,సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు,రాష్ట్ర మాజీ సంయుక్త కార్యదర్శి ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ధర్మపత్ని తులసి జలంధర్వదేవి ల కనిష్ట పుత్రిక ఐశ్వర్య,అదే గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ధర్మపత్ని లక్ష్మిదేవి ల ఏకైక పుత్రుడుఉదయ్ కుమార్ రెడ్డి ల కళ్యాణం దువ్వూరులోని సి.వి.వి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మైదుకూరుమాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘు రామిరెడ్డి, కమలాపురం మాజీ శాసనసభ్యులు జి. వీర శివారెడ్డిలునూతన దంపతులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించడం జరిగింది. వివాహ వేడుకలో ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి సోదరులు వైఎస్ఆర్సిపి నాయకులు నాయకులు ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, చంద్రకళ కన్యాదానం చేయడం విశేషం.ఈ కార్యక్రమంలో అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి ఎంపీపీ కానాల



జయచంద్రారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు సంఘన లక్ష్మీనారాయణ రెడ్డి, కోగటం వీరారెడ్డి, సంఘన హరినాద్ రెడ్డి, నాయకులు, మండల వైఎస్ఆ ర్సిపి నాయకులు ,బంధువులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# భాగవత సప్తాహంలో పాల్గొన్న తులసి రెడ్డి

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యం లో ఆదివారం సింహాద్రిపురం మండలం కసునూరు గ్రామంలో భాగవత సప్తాహం కార్యక్రమం జరిగింది. రాజ్య సభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ,ఆధ్యాత్మిక వేత్త కోడూరు జానకిరామ శర్మ, కుమారి యడుగూరు హన్సికా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కుమారి యడుగూరు హన్సికా రెడ్డి ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభం అయింది. ఈ సందర్భంగా తులసి రెడ్డి ,జానకి రామ శర్మ మాట్లాడుతూ రామాయణం,మహా భారతం,మహా భాగవతం గ్రంథాలు భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతి రూపాలని,సమాజానికి నిత్య దిక్సూచికలని కొనియాడారు. ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడు. ఈ పరిస్థితిలో భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. శ్రీమన్నా రాయణుని అవతార లీలా గాథా వైభవమే శ్రీమద్ భాగవతం అన్నారు. ప్రహ్లాదుడు, ధృవుడు, అంబరీషుడు, ముచికుందుడు తదితర భక్తుల గాథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్షాశాస్త్రమే భాగవతం అని వివరించారు. ఇది ఒక అమృత భాండాగారం.భక్తితో విన్నా,చదివినా మోక్ష ప్రాప్తి కలుగుతుందన్నారు. మహా భాగవతాన్ని మొదట వ్యాస మహర్షి తన కొడుకు శుక మహర్షికి వినిపించాడు.శుక



మహర్షి కలియుగ ఆరంభంలో గంగా నదీ తీరంలో భాగవత సప్తాహం కార్యక్రమం నిర్వహించి పరీక్షిత్ మహారాజుకు వినిపించాడు.తద్వారా పరీక్షిత్ మహారాజు మోక్ష ప్రాప్తి పొందాడని వారు వివరించారు.వ్యాసమహర్షి సంస్కృతం లో మహా భాగవతాన్ని వ్రాయగా భక్త కవి,సహజ కవి బమ్మెర పోతన తెలుగు లోకి ఆంధ్రీకరించారని, పోతన పద్యం రాని తెలుగు వాడు ఉండడని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగవతులు శ్రీయుతులు బాల కృష్ణా రెడ్డి,నారాయణ రెడ్డి,రామ సుబ్బా రెడ్డి,సాంబశివా రెడ్డి, రామ లింగారెడి,తాటిరెడ్డిపల్లె నారాయణ రెడ్డి,జయ చంద్రా రెడ్డి ,గోపాల్ స్వామి రెడ్డి,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఓబులేసు ఎన్నిక



ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : ఎర్రగుంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్త్ సూపర్వైజర్ గా పనిచేస్తున్న ఓబులేసు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కమలాపురం తాలూకా అధ్యక్షు నిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వంతో సామరస్యంగా చర్చించి ఉద్యోగుల సమస్యలను సమన్వయంతో సాధిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ కుమార్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి కృష్ణ మోహన్ పాల్గొని కొత్త సభ్యులను అభినందించారు.

# బాబూ నిరుద్యోగ భృతి ఎప్పుడు? డివైఎఫ్ఐ



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఎన్నికల హామీలలో భాగంగా నిరుద్యోగ భృతి ఎప్పుడూ బాబూ అని ముఖ్యమంత్రి నీ సూటిగా ప్రశ్నించిన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం.చిన్ని వీరనాల శివకుమార్. ఆదివారం నాడు యుటిఎఫ్ భవనందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ నిరుద్యోగ యువతకు 3000 నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారు అన్నారు.ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిన ఇంత వరకు ఆ ఉసెలేసన్నారు. ఇప్పటికే నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక కోచింగ్ సెంటర్లలో సంవత్సరాలు తరబడి కోచింగ్ తీసుకుంటున్నారని వారికి ఆర్థిక భారం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు.అటువంటి వారికి భృతి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.గతంలో టీడీపీ ప్రభుత్వం లో చివరి ఏడాది నిరుద్యోగ భృతి ఇచ్చారని మళ్ళీ ఇప్పుడు కూడా అదే పరిస్థితి కనబడుతుందని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సూపర్ సిక్స్ లో భాగంగా నిరుద్యోగ భృతి తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఇరగం రెడ్డి, అమ్మిరెడ్డి వారి కల్యాణ వేడుకల్లో రెడ్యం దంపతులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం, చిన్న శింగనపల్లె గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి మండల కన్వీనర్ ఇరగం రెడ్డి శంకర్ రెడ్డిఏ తులసి జలందర దేవి కనిష్ట పుత్రిక ఐశ్వర్య, చిన్న శింగనపల్లె గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఏలక్ష్మిదేవి ఏకైక పుత్రుడు ఉదయ్ కుమార్ రెడ్డి ల కళ్యాణం దువ్వూరులోని సి.వి.వి ఫంక్షన్ హాల్ లోజరిగింది. ఆదివారం జరిగిన వివాహ వేడుకలలో కళ్యాణ వేడుకల్లో వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ఆయన సతీమణి, రెడ్యం లక్ష్మీ ప్రసన్న, వైయస్సార్ సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి రెడ్యం అరుణాదేవి, వైయస్సార్ సిపి నేతలు రెడ్యం ఆదినారాయణ రెడ్డి, అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు చల్లి ఆశీర్వదించారు.

# కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

## డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డీఆర్వో కోరారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.

## డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం..

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవిం చుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# డయోసీస్ బిషప్ గా రెవ సంతోష్ ప్రసన్న రావు ఎంపిక



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలో కలసపాడు గ్రామానికి చెందిన నంద్యాల అధ్యక్ష ఖండం (డాన్) బిషప్ గా కామనూరి సంతోష్ ప్రసన్న రావు ను సినాడ్ సభ్యులు ఎంపిక చేసారు, ఏప్రిల్ 2024 న జరిగిన బిషప్ ఎన్నికల్లో రెవ, సంతోష్ ప్రసన్న, రెవ. నందం ఐజాక్, రేవ. సాల్మన్, రేవ. ఐజాక్ ప్రసన్న కుమార్, నలుగురు పోటీ పడ్డారు అప్పటి నుండి నేటి వరకు జాప్యం జరిగింది. సినాడ్ డయాసీస్ లో మోడరేటర్ లేక పోవడం నంద్యాల బిషప్ ఎంపిక ఆలస్యమైంది , ఇటీవల మోడరేటర్ ను ఎన్నుకున్నారు అనంతరం సినాడ్ సభ్యులు అందరు సంతోష్ ప్రసన్న రావు ను నంద్యాల డయాసీస్ (డాన్) బిషప్ గా ఎంపిక చేసారు, గత బిషప్ గా ఉన్న పుష్పాలలిత గత సంవత్సరం రిటైర్ కావడంతో బిషప్ ఎంపిక నిర్వహించారు, కామనూరి సంతోష్ ప్రసన్న రావు కడప జిల్లా కలసపాడు గ్రామ వాస్తవ్యులు తండ్రి పురుషోతం ప్రభుత్వ స్కూల్ హెడ్ మాస్టర్ కాగా తల్లి పెద్దిటీ పరిపూర్ణమ్మ ప్రభుత్వ ఉపాద్యాయులు ఐదు మంది ఆడపిల్లల కాగా సంతోష్ ఏకైక సంతానం, తల్లి చిన్న తనం నుండే భక్తి శ్రద్ధలతో పెంచింది, డిగ్రీ బీఎడ్ పూర్తి చేసిన సంతోష్, తల్లి పరిపూర్ణమ్మ ప్రేరణతో హైద్రాబాద్ లోని ఆంధ్ర థియాలాజికల్ బైబిల్ కాలేజీ లో డిగ్రీ పూర్తి చేసి పాస్టర్ గా పనిచేస్తున్నాడు, ప్రస్తుతం కడప జిల్లా లోని ముద్దనూరు ఫాస్ట్రేట్ లో డినరి చైర్మన్ గా విధులు నిర్వహిస్తున్నరూ. వీరి ఎంపిక పట్ల పాస్టర్లు , నంద్యాల డయాసిస్ సభ్యులు హర్షం ప్రకటించారు బాణా సంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. మంగళవారం నంద్యాల కేథడ్రాల్ చర్చ్ లో సంతోష్ కు బిషప్ పట్టాభిషేకం జరగనుంది." నంద్యాల డయాసిస్ ఆఫ్ హోలీ ల్యాండ్" గా కొనియాడ పడుతున్న కలసపాడు,ఎస్పీజి పేతురు పరిశుద్ధ పరిశుద్ధ పౌలు దేవాలయంలో కలసపాడు సంఘంకి చెందిన రెవరెండ్ కామనూరి సంతోష్ ప్రసన్నరావు కావడంతో నంద్యాల డయాసిస్ లో దైవ జ్ఞానంతో మంచి పరిపాలన అందించాలని దేవున్ని ప్రార్థిస్తూ డినరీ చైర్మన్ రెవరెండ్.ఆనంద్ కుమార్,రెవరెండ్.ఆశిష్ గాబ్రియేల్ బాబు,రెవరెండ్ మధు బాబు,కలసపాడు చర్చి కమిటీ మరియు సంఘ సభ్యులు. హర్షం వ్యక్తం చేశారు

# కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించండి

## కాంగ్రెస్ పార్టీ జడ్పీ టీసీ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని జడ్పిటిసి స్థానం గెలిపే లక్ష్యంగా నిలుస్తుందని, రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ అలాగే జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతిల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ జడ్పీ టీసీ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి,జడ్పీ టీసీ స్థానానికి ఇప్పటికే నామినేషన్ వేయడం జరిగిందని, ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అనిల్ కుమార్ రెడ్డి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ మరణానికి ముందు కాంగ్రెస్ అంటే వైయస్సార్ వైయస్సార్ అంటే కాంగ్రెస్ అనే విధంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించకపోవడంతో రాష్ట్రంలో జరిగిన అనేక పరిణామాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని, ప్రస్తుతం ప్రజలు కూడా మళ్లీ కాంగ్రెస్ రావాలి కాంగ్రెస్ తోనే భవిష్యత్తు అన్న విధంగా ఆలోచన మొదలైందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఇప్పటికీ ఎప్పటికీ కూడా ఆదరిస్తారని నమ్మకం ఉందనీ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మళ్లీ పుంజుకుంది అనడానికి పులివెందులలోని జడ్పిటిసి స్థానం గెలిపే ఒక నిదర్శనం అవుతుందనీ , రాజకీయ నేపథ్యం లేకుండా కాంగ్రెస్ పార్టీలో చేరి అనతి కాలంలోనే జెడ్పీ స్థానానికి నా మీద నమ్మకంతో పార్టీ అధ్యక్షురాలు పోటీ చేయవలసిందిగా ఆదేశించారనీ ఆమె ఆజ్ఞను శిరస వహిస్తూ పోటీలో నిలబడుతున్నామని,పులివెందుల ప్రజల ఆశీస్సులు మాకు మెండుగా ఉన్నాయి ప్రజలు తప్పకుండా మమ్మల్ని ఆదరిస్తారని నమ్మకంతోనే ఉన్నామనీ గెలిపే ధ్యేయంగా కూడా పులివెం దులలో ప్రచారాన్ని నిర్వహించి ప్రజల మన్న నలు ఆశీస్సులు పొంది జడ్పిటిసి



కాంగ్రెస్ అభ్యర్థి అయినా నన్ను అనిల్ కుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని అభ్యర్థించారు .

# బాస్కెట్‌బాల్ పోటిలకు ఎంపిక

## - విధ్యార్థుల ఎంపిక గర్వకారణం

## - కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి




వేంపల్లె మేజర్‌న్యూస్ : రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ చాంపియన్షిప్ పోటిలకు స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి అన్నారు. మరోసారి క్రీడా రంగంలో తమ విధ్యార్థులు ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వ కారణమన్నారు. ఈ పోటిలు పిఠాపురం ఓబిఎస్ హైస్కూల్ గ్రౌండ్లో జరగను న్నాయి. అరుణ్ కుమార్ రెడ్డి, భారత్ రాజ్ రెడ్డి, మనోజ్ కుమార్, అన్వేష్ రెడ్డి, యోగేంద్ర, తేజ,రామ్ చరణ్‌లు ఈ పోటీలకు ఎంపికయ్యారు. వీరి పట్ల కర స్పాండెంట్, డైరెక్టర్లు, పాఠశాల పిఇటి తదితరులు హర్షం వ్యక్తం చేసి, రాష్ట్రస్థాయి పోటీల్లో రానించాలని, పాఠశాల గుర్తింపు సాధిం చాలన్నారు.

# ఎద్దుల ఈశ్వర్ రెడ్డి జీవితం ప్రజా సేవకే అంకితం

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వేణుగోపాల్

**కమలాపురం మేజర్‌న్యూస్ :** కడప జిల్లా మొదటి ఎంపీ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత ఎద్దుల ఈశ్వర్ రెడ్డి జీవితం ప్రజాసేవకే అంకితమైందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి వేణుగోపాల్ తెలిపారు ఆదివారం కామ్రేడ్ ఏదుల ఈశ్వర్ రెడ్డి 39 వ వర్ధంతి సందర్భంగా కమలాపురంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు తధానంతరం ఆయన మాట్లాడుతూ.బ్రిటిష్ పాలకుల వ్యతిరేకంగా జరిగిన జాతీయ ఉద్యమంలో తన రాజకీయ ప్రస్తానాన్ని మొదలుపెట్టి కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులై చివరి శ్వాస వరకు పేదల పక్షాన పోరాడి కమ్యూనిస్టు నాయకుడు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి అన్నారు . నైతిక విలువలకు కట్టుబడిన మహోన్నత వ్యక్తి ఎద్దుల ఈశ్వర్ రెడ్డి రాజకీయాలు ప్రజా సంక్షేమం కోసమేనని తన జీవిత పరవమంత నిరూపించిన ఆచరణశిలి అని తెలిపారు . ఆయన సంపూర్ణ కుటుంబం పుట్టి ఉన్నత విద్యను అభ్యసించి ఎటువంటి వ్యక్తిగత ప్రలోభాలకు లోను కాకుండా తన యవధాస్తిని ప్రజా ఉద్యమం కొరకు తృణపాయంగా ఖర్చు చేసిన త్యాగశీలి 1946లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నాడు అప్పటినుండి బ్రిటిష్ ప్రభుత్వం ఉక్కు పాదం మోపిన చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో పార్టీని నడిపించుకున్నారనారు 1949బి1952 మధ్య కమ్యూనిస్టు పార్టీపై తీవ్ర నిర్బంధన అయినప్పుడు ఈశ్వరుని తమ స్వగ్రామంలో అజ్ఞాతవాసంలో ఉండగా ఆయనను ఇతర క కామ్రేడ్ ను అరెస్ట్ చేయడానికి 1949 సెప్టెంబర్ 28 పోలీసులు చేసినప్పుడు ప్రజలు తిరుగుబాటు చేసి పోలీసుల కళ్ళల్లో ప్రజలు కారం కొటీ రాళ్లతో పోలీసులపై




దాడి చేశారని ఈ సందర్భంలో జరిగిన కాల్పుల్లో వెంకట కొండారెడ్డి అనే కామ్రేడ్ కమ్యూనిస్టు పార్టీకి జై ఎద్దుల ఈశ్వర్ రెడ్డికి జై అని పశువుల బాసినారనారు అంటే ఎద్దుల ఈశ్వర్ రెడ్డి అంటే ప్రజలకు ఎంతో వనమాలిన ప్రేమ ఈ సంఘటన తెలుపుతుందనారు. ఆయన జ్ఞాపకార్థం గండికోట ప్రాజెక్టుకు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి ప్రాజెక్టు అని నామకరణ చేసిందని. కడప జిల్లా ప్రజా ఉద్యమా చరిత్రలో ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నిరండంబర విశిష్ట వ్యక్తిత్వం ఔన్నత్యం అంకితభావం చెస్మయంగా నిలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగేశ్వరరావు సహాయ కార్యదర్శి వరప్రసాద్ సిపిఐ నాయకులు గంగయ్య రాయప్ప సుబ్బయ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు సాదిక్ మణికంఠ రాఘవ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీపేట పుస్తక నిక్షిప్త కేంద్రంను సందర్శించిన గ్రంధాలయ అధికారి



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండల పరిధిలోని లక్ష్మీపేట గ్రామంలో గల పుస్తకనిక్షిప్తకేంద్రంను ఆదివారం (బి డి సి) చాపాడు మండల గ్రంథాలయ శాఖ అధికారి జె శివ శంకర్ రెడ్డి సందర్శించడం జరిగినది. అనంతరం పలు రికార్డులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ మండలం లైబ్రరీ బ్రాంచ్ ను లక్ష్మీపేట గ్రామంలో పాఠశాలకు అనుబంధంగా ఈ కేంద్రంను ఏర్పాటు చేయడం వలన ఇక్కడి గ్రామ ప్రజలే కాకుండా విద్యార్థులు కూడా ఈ లైబ్రరీ బ్రాంచ్ కు వచ్చి చదువుకోవడానికి వీలు కలుగుతుందన్నారు.ఆదర్శ గ్రామమైన లక్ష్మీపేటలో గత 3సంవత్సరాములనుండి గ్రామ పెద్దలు ఈ లైబ్రరికి వచ్చి కాస్త పుస్తకాలు పేపర్లు చదవడం అలవాటు చేసుకున్నరన్నారు.ఈ కార్య క్రమంలో పాఠకులు గ్రామపెద్దలు బి డి సి నిర్వాకులు బి. హరిత పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో బాల బాలికలకు జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ లో పోటీలు నిర్వహించబడ్డాయి. ఇందులో జిల్లా నలుమూలల నుండి 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరికి 60, 600 మీటర్ల లాంగ్ జంప్, జావెలిన్ త్రో, షాట్ పుట్, హై జంప్ మరియు ట్రైయాతలాన్ ఈవెంట్స్ లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంస పత్రాలు అందిం చబ డ్డాయి. ఈ క్రీడలలో రాష్ట్ర స్థాయి క్రీడలకు 30 మంది క్రీడాకారులు ఎంపి కయ్యారు. వీరిని ఆగస్టు నెల 9,10,11 తేదీలలో బాపట్లలో జరగ బోయే ఏపీ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో జిల్లా తరుపు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు నాగూర్ భాష, శివారెడ్డి, ఎర్రన్న, శంకర్,నరేష్, చందు, నాగేశ్వరరావు, ఖాదర్‌రెడ్డి, దిలీప్, కోచ్ వివేకానందరెడ్డి, రబ్బాని, భార్గవ్ సహకరి ంచారని, వారందరికీ నిర్వాహకులు వై అహమర్ భాష ,కార్యదర్శి భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ మరియు జిల్లా అథ్లెటిక్స్ సంఘం ధన్యవాదాలు తెలిపారు.

# మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై భాస్కర్ తెలిపారు. ఆదివారం ఆయన డి.ఎస్.పి భావన ఆదేశాల మేరకు పట్టణంలో వాహనాలు తనిఖీలు చేసి రికార్డులు పరిశీలి ంచారు. ఈ సందర్భంగా వాహనాలు నడుపుతున్న మైనర్లకు కౌన్సి లింగ్ నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్ట విడుద్దమని, దీనికి తల్లి దండ్రులు బాధ్యత వహించాల్సి వస్తుందని వివరించారు. పదేపదే మైన ర్లు వాహనాలు నడపడం వల్ల వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చ రించారు.

# శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్యాలు




**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని శిల్పారామం లో సాయంత్రం ఆట విడుపులో బాగంగా సాంస్కృతిక కళ వేదిక మీద అఖిల్ వారి సహకారంతో కడప నగరానికి చెందిన కిషోర్ డాన్స్ బృందం వారు పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలుతో హెూరెత్తిం చినాయి.పాటలు. నాటు నాటు,రాను బొంబాయికి రాను బొంబాయిరాను, మాస్ రాజ కు నర్తించారు.ప్రేక్షకులు తమ కరతాళ ధ్వనులతో కళాకా రులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్ర మంలో శిల్పారామం పరిపాలన అధికారి ఎస్.కృష్ణ ప్రసాద్, ఫీల్డ్ సూప ర్వైజర్ మధుసూదన బాబు పర్యవేక్షణలో నిర్వహించ బడ్డాయి. ఆదివారం కావడంతో ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కాసేపు సేద తీరారు.

# స్మార్ట్ విద్యుత్ మీటర్లకు వ్యతిరేఖంగా జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 11గంటలకు స్మార్ట్ విద్యుత్ మీటర్లకు వ్యతిరేకంగా జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ . నాగ సుబ్బారెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, సిపిఐ మరియు ప్రజా సంఘాల నాయకులతో కలిసి కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు విద్యుత్ వినియోగదారులను నిలువు దోపిడీ చేస్తాయని, ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలలో, వాణిజ్య సముదాయాలలో బిగించారని, నివాస గృహాలలో కూడా బిగించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధమైం దని ఆనాడు ప్రతిపక్షంలో ఉండి చంద్రబాబు నాయుడు, లోకేష్ మాట్లాడిన మాటలను వారికి గుర్తు చేసి నిలదీయ వలసిన సమయం ఆసన్నమైనదన్నారు, ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేయబోతున్నాడని ఊరు , ఊరు తిరిగి ప్రచారం చేసి ఎన్నికలలో లబ్ధి పొంది విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఆరోజు వద్దన్నా స్మార్ట్ మీటర్లను ఈరోజు బిగిస్తామని చెబుతున్నారంటే ఎంత వరకు సమంజశమన్నారు, ఆదిలోనే స్మార్ట్ మీటర్ల బిగింపుకు వ్యతిరేకంగా మరో విద్యుత్ పోరాటం తరహాలో పోరాడవలసిన గత్యంతరం ఏర్పడిందని అందువలన ఆగస్టు - 5 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో, నియోజకవర్గ కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు,



ఆందోళనలు, ధర్నాలు చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చిందన్నారు. ఈ పిలుపునందుకొని ఆయా ప్రాంతాలలో అన్ని వర్గాల వారు పాల్గొని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి వచ్చే విధంగా, స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రయత్నాలు ఆపివేసే విధంగా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి. కే. యం. యు జిల్లా నాయకులు బివి. శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బి. పీరయ్య, సిపిఐ నాయకులు డి. సుబ్బరాయుడు, ఎం. విజయమ్మ, చేజర్ల రవి, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు, జిల్లా నాయకులు పి. పవన్, బలరాం నాయక్, ప్రజా సంఘాల నాయకులు పుల్లయ్య, నరసింహులు, దానం, ఎలక్ట్రిషన్ భాష, సునీల్, సాలమ్మ, సుబ్బమ్మ, హుస్సేన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షునిగా

# కొండపల్లి చిన్న సుబ్బారావు ఘనవిజయం

### కొండపల్లి కి పట్టం కట్టిన బద్వేల్ ఆర్యవైశ్యులు.

### 84 ఓట్లతో విజయం



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్య వర్తక సంఘం నూతన అధ్యక్షునిగా కొండపల్లి సుబ్బారావు ఘనవిజయం 84 ఓట్లతో పట్టం కట్టిన. బద్వేల్ ఆర్యవైశ్యులు. బద్వేల్ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుని పదవీకాలం ముగియడంతో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులకు జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి పెద్దల ఆదేశాల ప్రకారం నూతన అధ్యక్షుడు ఎన్నికలు నిర్వహించి నూతన అధ్యక్షుని ఎన్నుకునేలా తీర్మానం జనరల్ బాడీ నిర్ణయం ప్రకారం బద్వేల్ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు ఎన్నికలు ఎన్నికల ద్వారా ఎన్నుకునేందుకు ఎలక్షన్ కమిటీ సభ్యులుగా ఉపాధ్యాయులను నియమించి వారి సారథ్యంలో ఎన్నికల నిర్వహించేలానిర్ణయించారు . బద్వేల్ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుని ఎన్నికలమూడవ తేదీ పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ విడుదల ఈరోజు ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమవుగా మధ్యాహ్నాం రెండు గంటల వరకు నిర్వహించారు బద్వేల్ పట్టణంలోని ఆర్యవైశ్య వర్తక సంఘం ఎన్నికలలో 1120 ఓట్లు వినియోగించవలసి ఉండగా వారిలో 1075 మంది ఓటర్లు పాల్గొనిఆర్యవైశ్య వర్తక సంఘ అధ్యక్షుని ఎన్నికకుఓట్లు వేయడం జరిగిందని ఎన్నికల అధికారి చెన్న కృష్ణ మొత్తం 94% ఓటింగ్ శాతం జరిగిందని వాటిలో ఏడు ఓట్లు చేలల్లనిగా గుర్తించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. వీటిలో నూతన అధ్యక్షుడికి పోటీ చేసిన కొండపల్లి చిన్న సుబ్బారావుకు 576 ఓట్లు పోలయ్యాయని మాజీ వర్తక సంఘం అధ్యక్షుడు కేవీ సుబ్బారావుకు 492 ఓట్లు ఓలాయే పోలయ్యాయి అని తెలిపారు. ఎన్నికలలో కొండపల్లి చిన్న సుబ్బారావు 87 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షునిగా గెలుపొందిన కొండపల్లి చిన్న సుబ్బారావుకి నూతన అధ్యక్షునిగా ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం నా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కొండపల్లి చిన్న సుబ్బారావు పేరుపేరునా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అమ్మవారి దగ్గర ఆశీస్సులు తీసుకొని భారీ ర్యాలీలో ప్రధాన రహదారి గుండా ఆర్యవైశ్యులను ఓట్లు వేసి గెలిపించి నందుకు వారికి ప్రత్యేక ధన్యవా ందాలు తెలుపుతూ ముందుకు సాగారు . ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు సేవలతో పూలదండలతో ఘనంగా సన్మానించి బాణాసంచా పేల్చి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మైదుకూరు రోడ్డు లోని అదేవిధంగా మైదుకూరు రోడ్డు లోని మహాత్మా గాంధీ.పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కర్మలపూడి వరప్రసాద్ దిండి పూర్తి సుబ్బరాయుడు భూపాలం నాగరాజా ఉరిమి శ్రీనివాసులు చిన్ని నరసింహ మాలపాటి వెంకటేశ్వరరావు జూటూరు నాగరాజా సగళ గోవిందస్వామి వందవాసి వెంకటరమణ రాఘవ బచ్చు సుధాకర్ తదితరులు ఆర్యవైశ్యులుఅభిమానులు ర్యాలీలో పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం

# అందజేసిన నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం పులి వీడు గ్రామపంచాయతీలోని ఎస్సీ కాలనీకి చెందిన ఓబులేసు కాలు విరిగి హాస్పిటల్ కు వెళ్లలేక ఇంటి దగ్గరే ఉన్నాడు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి అతనికి ఆర్థిక సాయం అందజేశారు.

# పురస్కారం మరింత బాధ్యతను పెంచింది

## రచయిత ,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** పురస్కారం తన కర్తవ్యాన్ని ,బాధ్యతను మరింత పెంచిందని రచయిత ,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు. హైదరాబాద్ మెగా పట్టణం లకిడికపూల్ పీఎం బిర్లా మ్యూజియం భాస్కర ఆడిటోరియం లో హెల్పింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు పి. శిరీష రెడ్డి ఆధ్వర్యంలో కీర్తిరత్న ఐకానిక్ టాలెంట్ పురస్కారాల సభ ఆదివారం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగు చలనచిత్ర నటుడు సూర్య చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ పురస్కారాలు రచయితలకు, చరిత్రకారులకు తమ విధిని ఉత్తేజితంగా జరపడానికి దోహదపడతాయన్నారు. ఐదు సంవత్సరాలుగా సాహిత్యంలోనూ చరిత్ర పరిశోధనలోను విశేష కృషి చేసినందుకు గుర్తింపు లభించిందని వివరించారు. వన్నూరమ్మ ఎదురులేని పాలే గత్తే పుస్తక రచనలో ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్నానని గుర్తు చేశారు. రచయితలను, కవులను, చరిత్రకారులను ప్రభుత్వపరంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన వెల్లడించారు.రెండు తెలుగు రాష్ట్రాలలో సాహిత్యంలోనూ చరిత్రపరంగా భవిష్యత్తులో మరింత సమాచారాన్ని నూతనంగా అందించడానికి విశేషమైన కృషి చేస్తానని తెలిపారు.. హైదరాబాద్ టీవీ9 రాడ్ కాస్టింగ్ ఇంజనీర్ రసూల్ , శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ ఆకుల సురేష్ వారి శిష్య బృందం అవార్డు గ్రహీతను పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రికవరీ చీఫ్ శేఖర్ నాయక్, ఎల్. హెచ్. పి .ఎస్ ,ఎస్ సి ఎస్ టి కమిషనర్ రాంబాల్ నాయక్,, సీనియర్ జర్నలిస్ట్ బొమ్మిశెట్టి మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, సాఫ్ట్వేర్ ఇంజినీర్ బండి పిచ్చోళ్ళ తిరుమలేష్, అశోక్, ఆంధ్రప్రదేశ్ పత్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాస్ నాయుడు, పత్రా మంచాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# మా అభ్యర్థిని గెలిపించండి

# ఎంపీ అవినాశ్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో తమ అభ్యర్థి హేమంత్ రెడ్డిని గెలిపించాలని ఎంపీ అవినాశ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.మాజీ జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డి కుటుంబానికి సీటు కేటాయించామని, వైసీపీ ఎంపీటీసీలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు ఎంపీ అవినాశ్ రెడ్డి కీలక పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి మహేశ్వర్ రెడ్డి గెలుపొందారు. అయితే ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో ఈ స్థానాన్ని భర్తీ చేస్తూ ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని, పులివెందుల గ్రామ పంచాయితీ ప్రజలు ప్రతి ఒక్కరు హేమంత్ రెడ్డిని ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిస్తూ, ఎన్ని పార్టీలు ఏకమై వచ్చిన వైకాపా పార్టీ జడ్పిటిసి అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలవడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం సందర్భంగా

# చాముండేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** శ్రావణమాసం సందర్భంగా స్థానిక వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి వారి దేవస్థాన సముదాయంలోని చాముండేశ్వరి అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్టుకు ప్రత్యేక గో క్షీర పంచామృత అభిషేకాలు పుష్పాలంకరణ పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ లలితా సహస్రనామార్చన, మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎస్ ఎల్ ఆర్ హాస్పిటల్ వారి ఉచిత

# మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠంలోని స్థానిక జడ్పీ బాలుర హైస్కూల్ నందు మైదుకూరు పట్టణంలో ఎస్ ల్ అర్ హాస్పిటల్ డాక్టర్ మూలే రామ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు నందు ఇసిజి 2డి- ఇ సి హెచ్ ఓ కొలెస్ట్రాల్ షుగర్ పరీక్ష లంగ్ పరీక్ష ఏ ఈ సి (అలర్జీ పరీక్ష) హెచ్ బి ఎ 1 సి సి బి పి మొదలగు పరీక్షలు అన్నీ కూడా దాదాపుగా నాలుగు వేల రూపాయలు విలువచేసే పరీక్షలు అన్నియు ఉచితంగా నిర్వహించారు వందకు పైగా ఓపి రావడం జరిగింది. ఈ మెగా క్యాంప్ నందు ఎంపీపీ చిలికాంపల్లి వీర నారాయణరెడ్డి మరియు మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి హాజరై క్యాంపు ని సమీక్షించి విజయవంతం చేయడం జరిగింది.